# భక్తిమాల

తెలుగు మాస పత్రిక పుష్పగుచ్ఛం 16 పుష్పం 9
సెప్టెంబరు 1993



పురుష ఏవేదం సర్వం యద్భూతం యచ్చ భవ్యం ।
ఇప్పటివరకూ జరిగిన సృష్టి, ఇక ముందు జరగబోయే సృష్టి
ఇదంతా కూడా ఆపరమాత్మ స్వరూపమే. [ఋగ్వేదము]

ప్రకాశకులు శ్రీభక్తిమాల ట్రస్టు(రి)
శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమము



# సూక్తిమంజరి

న తేన శూరో న చధీర ఏకః
సహస్రశో హన్తి జనాంస్తు యేన ।
ఆపత్సమూహేపి న దర్మహానిం
సహేత తేనైవ స ధీరశూరః ॥

గుండెబలం కల ధైర్యశాలులను, కండబలం గల పరాక్రమ వంతులను చూసి మెచ్చుకొనటం మానవుల సహజ లక్షణం. లోకం మెచ్చుకొంటుంది గనుక సాహసప్రవృత్తిని పెంచుకోవటం మానవప్రవృత్తులలో మరో లక్షణం. ఏమంచి లక్షణాన్నియినా దిగజార్చి నీచపరచడం కాలక్రమంలో జరిగే మార్పులలో ఒకటి. కొందరు పెంచుకోగా, మరి కొందరు మెచ్చుకొనేలా ధైర్య శౌర్యాలు క్రమంగా క్రూరత్వము రూపాంతరంచెందు తాయి. అలా దుష్పరివర్తన జరిగిన దశలో కూడావాటిపై ఆరాధనా దృష్టిపోదు. అందువలన సంకుచితమైన లక్ష్యాలతో విస్తారంగా జనం హింస చేసిన రోజులను సేనా నాయకులను మహావీరులుగా ఆదర్శ పురుషులుగా చిత్రించుకొనే దుర్దశ ఏర్పడుతుంది. దీనివల్ల యువకులలో క్రూరప్రవృత్తి ప్రబలమై సంఘంలోని మేధావుల ఆలోచనలకు మేల్కొలుపు జరుగుతుంది.

[ముగింపు మూడవ అట్టపై]

# భక్తిమాల

## తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక

ముక్తికన్యా వివాహేచ్ఛా యద్యస్తి తవ మానసే ।
ఆత్మాలంకరణార్థాయ భక్తిమాలాం గళే ధర ॥

సంస్థాపకులు: శ్రీ దత్త పీఠాధిపతి
**శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ**

సంపాదకుడు
**శ్రీ వప్పా వేంకటకృష్ణమూర్తి**

సహకార సంపాదకులు
శ్రీ షడ్దర్శనం సోమసుందరశర్మ
శ్రీ రమణకుమార్

పుష్పగుచ్ఛం 16 సెప్టెంబరు 1998 పుష్పం 9

పంచామృతాసేచన దీప్తదేహం
గంగాంబు సంసేచన శుభ్రగాత్రం ।
మద్భావధారా నిచితాఖిలాంగం
శ్రీదత్తదేవం హృది భావయామి ॥
(శ్రీదత్తధ్యాన మాలిక)

పంచామృతాల అభిషేకంతో ఆయన దేహంలో దీప్తి పెరిగింది. గంగనీటి అభిషేకాలతో ఆయన అందం అధికమైంది. నా భావాలనే ధారలు ఆయనలోని అన్ని అవయవాలనూ క్రమ్మివేశాయి. అట్టి శ్రీదత్తదేవుని హృదయంలో భావిస్తున్నాను.

# ప్రత్యేక గమనిక

జయగురుదత్త

గురుదేవులు పరమపూజ్య శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ తమసుదీర్ఘ నాదప్రసార ప్రపంచ పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని విచ్చేసిన శుభసందర్భంలో 1993 శ్రీ దేవీనవరాత్రి పర్వదినాలలో మైసూరు ఆశ్రమంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగగలవు.

| | |
|---|---|
| **3-10-93** ఆదివారం | శ్రీ గురుదేవుల ఆగమనం స్వాగతసభ |
| **16-10-93** శనివారం | శ్రీ దేవీ నవరాత్రి ప్రారంభం |
| **25-10-93** విజయదశమి | గురుదేవులు పరమపూజ్య శ్రీశ్రీశ్రీ స్వామీజీ వారి జన్మదినోత్సవ వేడుకలు |
| **26-10-93** ఏకాదశి శాంతిహోమం | అఖిలభారత జ్ఞానబోధ సభా సమ్మేళనము |

సద్గురు భక్తులందరూ కార్యక్రమములలో పాల్గొని సద్గురుకృపకు పాత్రులుకా గలరు.

ఇట్లు

కార్యనిర్వాహక వర్గము
శ్రీ దత్తపీఠము.

# దత్త సంకల్ప యాత్ర నివేదిక

(గతసంచికతరువాయి)

శ్రీ రమణ కుమార్

అచ్చరపాకం : 29-4-93 నాడు పాండిచ్చేరి నుంచి బయలు దేరి అచ్చరపాకం శ్రీ M. వెంకటేష్ రెడ్డి గారి యింటికి చేరితిమి ఆ యింటిని ప్రధాన కేంద్రంగా చేసికొని 30-4-93 నుంచి 7-4-93 వరకు శ్రీ అవధూ దత్తగిరి ఆశ్రమంలో ప్రతి రోజు ఉదయం శ్రీచక్రార్చన. పాదుకార్చన మరి .. 2-5-93 నాడు ఆశ్రమంలో మహా గణపతి హోమం మరియు 5-5-93 నాడు సాయంకాలం శ్రీ దత్తపూర్ణిమ హోమం మహా విశేషంగా జరిగినవి. 2-5-93 నాడు గణపతికి క్షీరాభిషేకం 5-5-93 నాడు బాలదత్తుడికి క్షీరాభిషేకం విశేషంగా జరిగినవి.

ఇచ్చట విశేషంగా 3,4, మరియు 6 తారీకులలో శ్రీ రఘువీరన్, మదురాంతకం వారిచే సుందరకాండ పారయణం జరిగింది. 5-5-93 పూర్ణిమనాడు సాయంత్రం మద్రాసు T.V&AIR ఆర్టిస్టు అయిన శ్రీ V. S. భూమినాథన్ గారిచే గాత్ర కచేరీ గావింపబడింది.

8,9,10 తారీఖులలో శ్రీ వెంకటేష్ రెడ్డి గారి యింట్లో శ్రీచక్రార్చన, పాదుకార్చన 9-5-93 నాడు గణపతి హోమం జరిగినవి.

నెల్లూరు :- 10-5-93 నాడు బయలుదేరి మద్రాసు మీదుగా సాయంకాలం 6 గం॥ లకు నెల్లూరు శ్రీ C. గోపాల రెడ్డి గారి

యింటికి చేరితిమి. ఇచ్చట 11-5-93 నుంచి 17-5-93 వరకు కార్యక్రమములు జరిగినవి. 15-5-93 C. గోపాల రెడ్డి గారి ఫాక్టరీలో 16-5-93 న వారి యింట్లో శ్రీచక్రార్చన మహా గణపతి హోమం విశేషంగా జరిగినవి. 14-5-93 ఇచ్చట శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీ K. చంద్రశేఖరశర్మ గారిచే ఉపన్యాసకార్యక్రమము జరిగింది.

5-5-93 నాడు పూర్ణిమనాడు ఉదయం శ్రీచక్రార్చన సమయంలో గూడ శ్రీ V.S. భూమినాథన్ గారిచే సంగీత కార్యక్రమము జరిగింది.

ఇదే రోజు తమిళ భక్తిమాల అచ్చరపాకం ఆశ్రమంలో శ్రీ పంచాపకేశన్ గారిచే రిలీజు గావింపబడినది. పూర్ణిమ రోజు మద్రాసు భక్తులు శ్రీV.R. గోపాలన్, శ్రీపంచాపకేశన్, శ్రీపాద, శ్రీరమణి, శ్రీశంకరన్ తదితర భక్తులు పూర్ణిమ కార్యక్రమములో పాల్గొని వెళ్లినారు.

శ్రీకాకుళంలో గూడ కార్యక్రమములు చాల చక్కగా జరుగుచున్నవి. [సశేషం]

జయ గురు దత్త

## శ్రీ స్వామీజీ వారి దివ్య సూక్తి

వివేకి బాహ్య విషయ భోగాలపై కోరికను విడిచి సాధువైన మహా గురువు వద్దకు వెళ్ళి ఆ గురువు అనుగ్రహించిన ఉపదేశాల పై మనసును స్థిరపరచి ముక్తిని పొందడానికి ప్రయత్నిస్తాడు.

# వివాహములు

గోకవరం భక్తులు

శ్రీ వి. వి. వి. సత్యన్నారాయణ గారి కుమార్తె

వధువు చి॥ సౌ॥ రోహిణి

వరుడు చి॥ గోపాలకృష్ణ ల

[ (లేటు) చిట్టూరి వనుప శెట్టిగారి కుమారుడు ]

వివాహము దీ. 8-8-93 ఆదివారం నాడు గోకవరంలో జరిగినది.

మచిలీపట్నం భక్తులు

శ్రీ పిసుపాటి వెంకట లక్ష్మినారాయణ గారి కుమార్తె

వధువు : చి॥ సౌ॥ ధరిత్రి B.Com

వరుడు : చి॥ శ్రీనివాసు B.Com ల

[శ్రీ చిట్టా కృష్ణబ్రహ్మం గారి కుమారుడు ]

వివాహము దీ. 8-8-93 ఆదివారంనాడు మచిలీపట్నంలో జరిగినది.

అనంతపురం భక్తులు

శ్రీమతి చిందనూరు సావిత్రమ్మ గారి తృతీయ కుమారుడు

వరుడు : చి॥ వేణుగోపాల్

వధువు : చి॥ సౌ॥ నాగమణి ల

[ శ్రీ గుండా నాగయ్యాగారి చతుర్థ పుత్రిక ]

వివాహము దీ. 8-8-93 ఆదివారం క్రొత్తపూరులో జరిగినది.

విజయవాడ భక్తులు

శ్రీ పొట్టూరి రామసత్యనారాయణ కుమార్తె,

వధువు : చి॥ సౌ॥ శ్రీలత

వరుడు : చి॥ హరిబాబు ల

[శ్రీ సూరపనేని బసవయ్యగారి కుమారుడు]

దీ. 6-8-98 శుక్రవారం నాడు కృష్ణాజిల్లా రైస్ మరియు ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్, గాంధీనగర్, విజయవాడలో వివాహము జరిగినది.

సికింద్రాబాద్ భక్తులు

యజ్ఞ సరస్వతి కృష్ణమూర్తియాదవగారి పుత్రుడు

వరుడు : చి॥ అమరనాథ్ యాదవ్

వధువు : చి॥ సౌ॥ ఝోషిన ల

[ పాండురంగప్రసా యాదవ్ గారి పుత్రిక

వివాహము దీ. 9-5-98 ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది.

ఈ నూతన దంపతుల అందరిపై శ్రీ గురుదేవుల కృప వర్షించుగాక.



క్రోనవీధి భక్తులు L. విశ్వేశ్వరరావు గారు నూతన గృహప్రవేశం చేశారు. వారి కుటుంబసభ్యుల పైన శ్రీస్వామీజీ వారి అనుగ్రహం వర్షించుగాక.

# "నాదప్రసార" నివేదిక

( గతసంచిక తరువాయి )

శ్రీ H.V. ప్రసాదు

నివేదిక 8 :-

అట్లాంటాలోని నార్త్‌ఈస్ట్ యూనిటేరియన్ యూనివర్సలిస్ట్ కాంగ్రగేషన్ చర్చిలో క్రియాయోగ తరగతులు జరుగుచుండగా రెండవ రోజున శ్రీ స్వామీజీ ఆచర్చి మినిస్టరయిన శ్రీ రెవ్ రాయ్ రెనాల్డ్సు ( Rev. Roy Reynolds ) ని కలిశారు. శ్రీ రాయ్ గారు శ్రీ స్వామీజీ పట్ల, వారి కార్యక్రమముల పట్ల ఎంతో ఆకర్షితులై ఎన్నో వివరములు అడిగి తెలుసుకొన్నారు. చివరి కాయన తన బైబుల్ గ్రంథాన్ని ఒకసారి స్పృశించి ఇమ్మని కోరారు.

మరునాడు శ్రీచక్రపూజ నంతరం శ్రీ స్వామీజీని గొప్ప రత్న విక్రయశాలకు తీసుకు వెళ్ళారు. ఆసాయంత్రం డేస్ ఇన్ (Days Inn) లో జరిగిన సత్సంగ సభలో శ్రీ స్వామీజీ "దత్త దత్త అనుకొందాం" పాట గానం చెయ్యగా వచ్చిన శ్రోతలు ఉర్రూతలూగారు. సుమారు 150 మంది శ్రోతలు వచ్చారు.

మరునాడు (23-4-33) శ్రీ స్వామీజీ అదే రాష్ట్రంలోని అగస్టా అనే పట్టణానికి చేరారు. అక్కడ శ్రీ బీగమ్ముద్ర కేసరినాథ్ గారి ఇంటి దగ్గర శ్రీ స్వామీజీకి పరివారానికీ సాంప్రదాయిక పూర్ణకుంభ స్వాగతం లభించింది. ఆ సాయంత్రం స్థానిక T.V. సంస్థ 'మూవ్ అప్' (Move up) వారు స్వామీజీని ఇంటర్వ్యూ చేశారు. 30 నిమిషాల ప్రసారంలో శ్రీ స్వామీజీ

ఇంటర్వ్యూ, భజన, కచేరీలను కూడా చూసారు. కానీ ఈ 30 నిముషాల రికార్డింగ్ కి దాదాపు 6 గంటలు పట్టింది. దానిని మరునాడు TVలో ప్రసారం చేసారు. శ్రీ కేసరినాథ్ గారు శ్రీ స్వామీజీ గురించిన 30 సెకండ్ల ప్రకటనను అన్ని TV కేంద్రాలలో పలుసార్లు వచ్చే ఏర్పాటు చేశారు. ది 24-4-93న కచేరీ జరిగింది. 400 పైగా శ్రోతలు పరవశులై శ్రీగురుదేవుల నాదప్రసారాన్ని విన్నారు. అగస్టాలోని హిందూ టెంపుల్ చైర్మన్ శ్రీ కమల్ గారు ఈ కచేరీకి దీపం వెలిగించారు. మరునాడు 25-4-93 ఆదివారం అగస్టాలోని హిందూ టెంపుల్ లో శ్రీచక్రార్చన, గణపతి హోమం సాయంత్రం సత్సంగం జరిగాయి. ఆపై మూడురోజులు క్రియా యోగ తరగతులలో 45 మంది పాల్గొన్నారు.

క్రియా యోగ తరగతుల మొదటి రోజు సాయంత్రం తరగతుల కోసం శ్రీ స్వామీజీ ఆ ఆలయంలోనికి ప్రవేశించ బోతుండగా ఎక్కడి నుంచో ఒక చిన్న కుక్కపిల్ల పరిగెత్తుకొని వచ్చి శ్రీ స్వామీజీ పాదాలచుట్టూ తిరిగి ఆగింది. సాయంత్రం ఏడున్నర ప్రాంతాలలో యీ కుక్క పిల్ల ఎలావచ్చిందా అని శ్రీ స్వామీజీ ఆశ్చర్యంగా చూడసాగారు ఎందుకంటే అమెరికాలో రోడ్ల మీద దిక్కులేని కుక్కలు తిరగటం అనేది ఉండదు. చలి ఎక్కువగావుంది. పైగా అమెరికాలో దిక్కులేని కుక్కలను కాల్చి చంపేస్తారు. అందువల్ల శ్రీ స్వామీజీ ఆ కుక్కపిల్ల మీద చాలా జాలి పడుతూనే క్రియాయోగ తరగతి లోనికి వెళ్ళిపోయారు. బోధనపూర్తయి తిరిగి బయటకు వస్తున్న శ్రీస్వామీజీ వాకిలి ప్రక్కన చలిలో వణికిపోతూ నిలబడి వున్న ఆ కుక్కపిల్లను చూచి నిర్ఘాంతపోయారు వెంటనే దాన్ని తన

చేతులతోనే ఎత్తుకొని దానివంక పరిశీలనగా చూశారు. అది నల్లని బొచ్చు కుక్క. దాన్ని ఎవరైనా తీసుకొంటారా అని శ్రీ స్వామీజీ అక్కడి వారిని అడిగారు. ఎవరూ ఉత్సాహం చూపలేదు. శ్రీస్వామీజీ శాలీశేని పిలిచి ఆ రాత్రి దానిని పోషించమని ఆదేశిస్తూ ప్రసాద్ వంకకు తిరిగి దాన్ని ఓడలో భారతదేశానికి పంపే ప్రయత్నం చెయ్యమన్నారు. "నేను దీన్ని చేతుల్లోకి తీసుకొన్నాను, కనుక ఇక దీని రక్షణ నానైతిక బాధ్యత" అన్నారు శ్రీస్వామీజీ. చిత్రం అమరునాటికి ఆకుక్కను మాకివ్వాంటే మాకివ్వని పోటీ పడసాగారు భక్తులు దాన్ని భారతదేశానికి పంపటంకుదరకపోతే ఎవరికైనా యిస్తాలెమ్మన్నారు శ్రీస్వామీజీ. దానికి "ఫౌండర్" అని పేరు పెట్టారు శ్రీ స్వామీజీ "అది కొనబడలేదు దొరికింది అందువల్ల దానికాపేరు" అన్నారు శ్రీ స్వామీజీ.

మూవ్ అప్ TV వారి ప్రదర్శన అనేక మంది అభ్యర్థనపై మే1న మళ్ళీ ప్రదర్శించ బడింది. ఆ TV ఇంటర్వ్యూ జరిగిన ఈవ్ లైన్ (EVE LYNN) అనే ఆయన మొదట్లో యీ కార్యక్రమం ప్రజలకేమి వచ్చుతుందని పెదవి విరిచారు. ఈపరిణామం చూసి స్వయంగానే శ్రీ స్వామీజీ భక్తుడిగా మారిపోయాడు.

ఏప్రిల్ 26న శ్రీ జయలక్ష్మి మాత జయంతి ఉత్సవానికై శ్రీ జయలక్ష్మి మాత ఫొటో నెగెటివును శ్రీ కేసరి నాథ్ గారికి ముందుగానే పంపారు. ఆయన దాన్ని స్థానిక ఫొటో గ్రాఫర్ హరీష్ గార్కి యిచ్చి డెవలప్ చెయ్యమన్నారు. హరీష్ గారు శ్రీ స్వామీజీతో పరిచయం ఉన్నవాడు కాదు. కానీ శ్రీ జయలక్ష్మి మాత ఫోటోని చూడగానే డెవలప్ చేశారు. ఏమయిందో మరి, ఆఫోటోను చూసినకొద్దీ ఆకర్షణ అయిపోయింది.

దాన్ని ఎంత పెద్దదిగా అయితే అంత పెద్దదిగా రంగులతో ఎన్లార్జ్ చేసి అర్చించాలి అని ఆయనకు పుట్టింది. దానికోసం ఆయన తనంతట తానుగా అట్లాంటాకు పలుదూర్లు తిరిగి పెద్ద అద్భుతమైన పటాన్ని చేయించి యీ జయన్తి కాలములో పెట్టాడు. అర్చనలు జరిగాయి. శ్రీ స్వామీజీ తమ ప్రసంగంలో శ్రీ జయలక్ష్మీ మాత తమ జీవితాన్ని భక్తులకుఎలా ప్రభావితం చేస్తున్నదని వివరించారు.

30-04-1993

30వ తారీకున - శ్రీ స్వామీజీ అగస్టానుంచి దక్షిణ కరోలినా (South Carolina) రాష్ట్రంలోని కొలంబియా నగరానికి చేరారు. ఆ సాయంత్రంకు అక్కడ డచ్ ఫోర్క్ ఆడిటోరియం ( DUTCH FORK AUDITORIUM )లో కచేరీ వుంది. స్థానిక భక్తులు శ్రీ నారాయణ స్వామి నాడిగ్, DR. సి.వి. హాల కృషి ఫలించింది. ఆ హాలు నిండి పోయింది. హంట్స్విల్లే, అట్లాంటా, అగస్టాల నుంచీ ఎందరో భక్తులు యీ కచేరీకి వచ్చారు. శ్రీ స్వామీజీ గానం యీ ప్రపంచాన్ని మరపించింది.

మే 1వతారీఖు.

మరునాడు శ్రీ స్వామీజీ సైంట్ లూయీస్ కి చేరారు. ( St Louis ) అక్కడి ఏర్పాట్లను DR. L. నాయుడు గారు చేశారు. ఆ సాయంత్రం స్థానిక మహాత్మా గాంధీ సెంటర్లో కచేరీ జరిగింది. DR. L. సుబ్రహ్మణ్యం దీపం వెలిగించారు. ఈ కచేరీలో " గణగిణ మ్రోగెడు " పాట శ్రోతల హృదయాలను దోచుకున్నది. తని ఆవర్తనంతో ఎప్పటిలాగా, శ్రీ స్వామీజీ శ్రోతలలో తిరిగి అనేక మందికి రోగనివారణ చేశారు. మరి కొందరికి లాకెట్లు వగైరా సృష్టి చేసి యిచ్చారు.

మే 2వ తేది ఆదివారంనాడు వరుణ దేవుడి కుంభవృష్టిని శ్రీ స్వామీజీ నివారించారు. ఇక్కడి హిందూ టెంపుల్ కి శ్రీ నాయుడు గారు చైర్మన్. 1990లో శ్రీ స్వామీజీ అమెరికా వచ్చినప్పుడు శ్రీ నాయుడుగారు శ్రీ స్వామీజీని పిట్సుబర్గ్ నుంచీ సైంట్ లూయిస్ కి అనుకోకుండా తీసుకు వెళ్ళి ఒక ఖాళీ స్థలంలో భూమి పూజను చేయించారు ఆ స్థలంలో ఇప్పుడు ఒక అందమైన ప్రార్థనా మందిరము. దేవ మందిరము సాంస్కృతిక కార్యక్రమములకై ఒక మహాత్మా గాంధి కేంద్రం వెలసి వున్నాయి. 1990 నాటి భూమి పూజ ఇలా ఫలించినందుకు శ్రీ స్వామీజీ సంతోషించారు. ఆనాటి హోమపూర్ణాహుతి అనంతరం యీ కేంద్రంయింకా వృద్ధి అవుతుందని గర్భగుడి నిర్మాణము, ప్రతిష్ఠాపన కార్యక్రమములు త్వరలో జరుగుతాయని శ్రీ స్వామీజీ ప్రకటించారు.

ఆ మరునాడు సత్సంగ సభ తరువాత ఒక చిత్రం జరిగింది. పోలియో వ్యాధి పీడితులైన యిద్దరు బాలురు, UASలోని HYDలో ఒక పోలియో హాస్పిటల్ కట్టించాలని విరాళాలకోసం పర్యటన చేస్తూ ఆ ఆలయానికి వచ్చారు. శ్రీ స్వామీజీ ఆలయ కమిటీ వారిచేత 300డాలర్ల విరాళం చెప్పి యిప్పించారు. శ్రీ గురుదేవుల సంఘసేవా కార్యక్రమం భారత దేశంలో ఆగదు మరి! వారు ప్రపంచంలో ఎక్కడవున్నా అది కొనసాగుతూనే వుంటుంది.

(సశేషం)

# ఆశ్రమంలో

జూన్ 4న పూర్ణిమనాడు పవమాన హోమం జరిగింది.

సద్గురు జన్మ దినోత్సవం -

శ్రీసద్గురు దేవులు తమ 51వ జన్మదినోత్సవ వైభవ మహానుగ్రహాన్ని ట్రినిడాడ్ టుబాగో భక్తులకు అనుగ్రహించిన విషయం పాఠకులకు తెలుసు. తిథుల ప్రకారం జన్మదినం 31-5-93 జరిగింది.

ఆరోజు మైసూరు ఆశ్రమంలో శ్రీ స్వామీజీ పాదుకలకు ప్రత్యేక పాదపూజ జరిగింది. శ్రీ స్వామీజీ సమక్షంలో ఎలా జరుగుతుందో అంత వైభవంగా జరిగింది. ఆతరువాత పవమాన హోమం, ఆయుష్య హోమాలు జరిగాయి. ది 6-6-93 శ్రీదత్త మూర్తికి 150 కలశాల తైలాభిషేకం జరిగింది. అయితే తత్సంబంధించిన మహోత్సవం 13-6-93న జరగాలని ఎందుకో శ్రీ గురు దేవులే నిర్ణయించారు. ఆ ఆజ్ఞాబలం వల్ల అక్కడ ట్రినిడాడ్ దేశంలో శ్రీ స్వామీజీ వారి దివ్య సన్నిధిలోను, ఇతర సమస్త ఆశ్రమాలలోను శ్రీవారి మానసిక సన్నిధిలోను ఈమహోత్సవాలు యథోచితంగా జరుపుకోబడినాయి.

మైసూరు ఆశ్రమంలో ఆనాడు సూర్యోదయ సమయానికే శ్రీదత్తాత్రేయ దివ్యమూర్తికి క్షీరాభిషేకం జరిగింది. ఆటు తరువాత 9గంటలకు శ్రీ సద్గురు పాదుకలకు శ్రీగురుపూజ విస్తారంగా జరిగింది. పెద్దరజత సింహాసనమునందు శ్రీ గురు పాదుకలను ఉంచుకొని పంచామృతాభిషేకాదులతో కలసి యీ మహా పూజ కన్నులపండుగగా సాగింది. తరువాత శ్రీస్వామీజీ

సన్నిధిలోలాగానే ఆశ్రమ స్వయంసేవకుల వందన సమర్పణ జరిగింది. అనంతరం ట్రినిడాడ్ నుంచీ పూజ్య శ్రీ స్వామీజీ ఫోనులో అనుగ్రహించిన సందేశాన్ని టేపుచేసి భక్తులకు వినిపించారు.

ఆ తరువాత జరిగిన సభకు కర్ణాటక రాష్ట్ర పశుపోషక శాఖ స్టేట్ మంత్రి శ్రీ K.N. నాగేగౌడ అధ్యక్షత వహించగా స్థానిక MP శ్రీమతి చంద్రప్రభ అర్సు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఆ సందర్భంగా మంత్రి శ్రీ K.N. నాగేగౌడ గారు శ్రీ స్వామీజీతో తమ అనుభవాలను తెలుపుతూ శ్రీ స్వామీజీ అనుగ్రహంవల్ల తమహృద్రోగం పోయిందని క్రమంగా వృద్ధి వచ్చిందని తాను ఆస్తికుడిగా మారాననీ చెప్పారు.

శ్రీ స్వామీజీ జన్మదినోత్సవ సందర్భంగా ఆశ్రమం నిర్వహించిన వివిధ పోటీలలో బహుమతి గ్రహీతలకు ఈ అతిథుల చేత బహుమతులందించ బడినాయి. అలాగే పీఠవిద్యా సంస్థకు చెందిన హైస్కూలులో యీ సారి ఉత్తమంగా వచ్చిన విద్యార్థులకు, ఆశ్రమ వేదపాఠశాలలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు బహుమతులందించ బడినాయి.

ఆతరువాత 12గంటలకు హోమం పూర్ణాహుతి అయిన వెంటనే సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు శ్రీ T.V. శంకర నారాయణ గారి శాస్త్రీయ గాత్ర కచేరీ జరిగింది. ఈకచేరిని కర్ణాటక రాష్ట్ర జయోలజీ శాఖ స్టేట్ మంత్రి శ్రీ D.A. చిన్నప్పగారు ఆవిష్కరించారు. శ్రీ మైసూరు నాగరాజున్, శ్రీ భక్తవత్సలం గార్ల వాద్య సహకారం అందించారు.

ఈలోగా సంగీత సేవను వింటూ భక్తులు బారులు తీరి రజిత సింహాసనములో కల పూజ్య శ్రీ స్వామీజీ చిత్రపటానికి పాదుకలకు మాలార్పణలు చేసారు. కచేరీ అనంతరం మహా ప్రసాద వినియోగం జరిగింది. ఈ ఉత్సవానికి వివిధ ఆశ్రమాల నుంచీ 500 మందికి పైగా భక్తులు విచ్చేసారు.



స్థలదాతలు

శ్రీ R. వెంకటేశ్ మైసూరు

శ్రీ M. బాలసుందరం మలేషియా

## ఈమాసంలో మనపర్వాలు

**19-9-93** ఆదివారం వినాయక చవితి

**20-9-93** సోమవారం ఋషిపంచమి

**29-9-93** బుధవారం భాద్రపద శుద్ధచతుర్దశి (నూజివీడు) దేవదేవాతరదత్త జన్మదినోత్సవం

**1-10-93** శుక్రవారం మహాలయపక్ష ప్రారంభము

**12-10-93** నుంచి **23-10-93** వరకు కావేరీనది పుష్కరములు

**15-10-93** ,, మహాలయ అమావాస్య

**16-10-93** శనివారం శ్రీ దేవీశరన్నవరాత్రి మహోత్సవ ప్రారంభము.



## మైసూరు ఆశ్రమంలో శ్రీముఖ సంవత్సర శ్రీదేవీ నవరాత్రి పూజా విశేషములు

| తేది | వారం | తిథి | ప్రధాన దేవత |
|---|---|---|---|
| **16-10-93** | శనివారం | పాడ్యమి | గౌరి |
| **17-10-93** | ఆదివారం | విదియ | రాజ రాజేశ్వరి |
| **18-10-93** | సోమవారం | తదియ | దుర్గిలక్ష్మి |
| **19-10-93** | మంగళవారం | చవితి | మీనాక్షి |
| **20-10-93** | బుధవారం | పంచమి | పరాశక్తి |
| **21-10-93** | గురువారం | షష్ఠి | విశాలాక్షి |
| **22-10-93** | శుక్రవారం | సప్తమి | సరస్వతి |
| **23-10-93** | శనివారం | దుర్గాష్టమి | చండి |
| **24-10-93** | ఆదివారం | మహానవమి | శక్తి దుర్గి |
| **25-10-93** | సోమవారం | విజయదశమి | పూర్ణకళా రాజ రాజేశ్వరి |
| **26-10-93** | మంగళవారం | ఏకాదశి | శాంతిహోమం |

గమనిక :- 30-10-93 ఆశ్వీజ పూర్ణిమ [ఋషీకేశక] దిగంబర దర్శానకాలం

Jaya Guru Datta

Sri Ganapati Sachchidananda Avadhoota Datta Peetham
Dattanagar Mysore

invites you to participate in the
reverential welcome to be accorded
to commemorate the successful completion of the glorious

NAADA PRASAARA - VISHVA SHANTI

World Tour of

**Dattapeethadhipati Jagadguru Paramapoojya**
**Sri Sri Ganapati Sachchidananda Swamiji**

at 12-30 pm on Sunday the 3rd October 1993
at
Sri Ganapati Sachchidananda Ashram
Dattanagar Mysore

(రెండవ అట్ట తిరువాయి)

ఫలితంగా ధైర్యమంటే ఏమిటి? శౌర్యమంటే ఏమిటని చర్చ మొదలవు తుంది ఎవరికివారి హృదయంలో

రాబోయే సమస్యలకు ముందుగానే పరిష్కారాలను చూపించే స్వభావం కల మన మహర్షులు ఈచర్చలకు కొత్తమలుపు నిస్తున్నారు గమనించండి.

వంద మంది శత్రువులు పైబడ్డా గుండె చెదరలేదు అభిమన్యుడికి. వందకష్టాలు పైబడ్డా గుండె చెదరలేదు హరిశ్చంద్రుడికి ఇద్దరిలోనూ ధైర్యగుణం ఉంది. ఎందరినో హింసించి చక్రవర్తి అయ్యాడు రావణుడు చేతచిక్కి, బవలి వ్రేలాడిపోయిన శత్రువునుపిలిచి, పోయి విశ్రాంతి తీసికొని రేపు యుద్ధానికి రమ్మన్నాడు రాముడు. ఇద్దరిలోనూ పరాక్రమం ఉంది. మరిఈ రెండు జాతుల ధైర్యాలలో శౌర్యాలో ఏది నిజమైన ధైర్యం? ఏది నిజమైన శౌర్యం.?

సమాజ పురోభివృద్ధే సద్గుణాలకు పరమార్థం అని అంగీకరిస్తే హరిశ్చంద్రునిలో వున్నదే నిజమైన ధైర్యం, రాముడిలో వున్నదే నిజమైనశౌర్యం అని అంగీకరించటానికి వేరే వ్యవధి పట్టదు. అందువల్లనే ఇలా పైసూక్తిలో అంటున్నారు.

వేలకొలది జనులను సహకరించగలిగినంత మాత్రాన అది ధైర్యమూ, శౌర్యమూ కానేరదు. ఆపదలు గుంపులై మీదబడినాసరే, ధర్మం తప్పిపోకుండా నిలబడగలిగితే అదే అసలైన ధైర్యమూ, శౌర్యమూకూడా అని ఆలోచించండి అలాంటిగుణాన్ని అలవరుచుకోండి.

స్వామీజీ

Reg No 29690/76
K R N N 74

ఘటకుడ్యాదికం సర్వం
మృత్తికామాత్ర మేవ హి ।
తద్వ ద్బ్రహ్మ జగత్సర్వ
మితి వేదాన్త డిండిమః ॥

[శంకరాచార్యులవారు]

కుండలు, గోడలు మొదలయినవన్నీ మట్టిలోంచే వచ్చాయి. వాటిలో మట్టికన్నా వేరేదీ లేదు. అలాగే యీ జగత్తు అంతా పరబ్రహ్మంలోంచే వచ్చింది అందువల్ల ఇందులో అణువణువునా పరమాత్మ తప్ప వేరేదీ లేదు.

ADDRESSED TO

Printed and Published by : K.V. Krishna Murthy
For Sri Bhakti Mala Trust Mysore at Sri Lakshmi Narasimha Press